# పదవీ విరమణ పొందిన జిఎం (ఫైనాన్స్)కు ఆత్మీయ సన్మానం

**కొత్తగూడెం సింగరేణి, జనవరి 31 – ప్రజాజ్యోతి:** పదవీ విరమణ పొందుతున్న సంధర్భముగా సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావును శనివారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో ఐ&పిఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో ఆత్మీయ సన్మాన

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 1 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 3




2 లో..

# కర్ర ట్రాక్టర్లతో... అధికారులకు సవాల్....?

- అపాయమే జరిగాక... అయ్యో అంటూ చేతులు దులుపుతారా...!
- ఓవర్ లోడ్ భయానికి రోడ్లు ఎక్కేది ఎట్లా..?
- ప్రాణ భయంతో ప్రయాణికులు..!
- జిల్లా రోడ్డు రవాణా అధికారుల జోక్యంతోనే కట్టడి అంటున్న ప్రజలు..

రోడ్డు భద్రతే.. మన భద్రత.. మన భద్రతే.. ప్రపంచ భద్రత అంటూ అధికారులు ఇచ్చే ఉపన్యాసాలు.. గొప్పలు చెప్పుకోవడానికేనా..! అన్ని భద్రతల గురించి తెలిసిన అధికారులు రోడ్డుపై పరుగులు పెడుతున్న యమపాషాల వంటి ఓవర్ లోడ్ ట్రాక్టర్లను చూడలేక పోతున్నారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సారపాకలో గల పేపర్ బోర్డు కర్మాగారానికి కర్ర సరఫరా చేస్తున్న ట్రాక్టర్లు ఎంతోకాలంగా ఓవర్ లోడ్ తో తిరుగుతూనే ఉన్నాయి. ఈ ఓవర్ లోడుల కారణంగా ఎన్నోసార్లు ఘోరమైన రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలు అధికారులకు తెలియనివి కావు. అయినప్పటికీ ఓవర్ లోడు ట్రాక్టర్ల పై అధికారులు అంత ప్రేమ ఎందుకు చూపిస్తున్నారో..? తెలుపాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మనకెందుకులే అని వదిలేస్తున్నారా..? లేక మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారో..? అర్థం కాని పరిస్థితి. కాగా ఓవర్ లోడు ట్రాక్టర్లను కట్టడి చేయడంలో మాత్రం అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఎన్ని కథనాలు వచ్చినా... ఎన్ని ప్రమాదాలు జరిగినా.. ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయినా కర్ర ట్రాక్టర్లను అధికారులు కట్టడి చేయరా..? అంటూ వస్తున్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

• బూర్గంపహాడ్, ప్రజాజ్యోతి

## దమ్మపేట పోలీసుల చాకచక్యం - వరుస దొంగతనాలకు బ్రేక్

- ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనం కేసు ఛేదింపు
- 90 కిలోల కాపర్ , కారు స్వాధీనం - ముగ్గురు నిందితుల అరెస్ట్

**దమ్మపేట, జనవరి.31,(ప్రజాజ్యోతి):** దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనం ఘటనను పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన



మిగతా 2 లో...

## అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల కలప పట్టివేత

- సుజాతనగర్ లో చింతా - వేప కర్రల అక్రమ రవాణా భగ్నం

**సుజాతనగర్, జనవరి 31 (ప్రజాజ్యోతి):** సుజాతనగర్ కార్పొరేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న చింతా, వేప కర్రలను పోలీసులు పట్టుకున్నారు. సుజాతనగర్ ఎస్సై రమాదేవి నేతృత్వంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సాయంత్రం ఐదు గంటల సమయంలో సుజాతనగర్ లోని హెచ్ పీ పెట్రోల్ బంక్ సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు



మిగతా 2 లో...

## పదవీ విరమణ పొందిన జిఎం (ఫైనాన్స్)కు ఆత్మీయ సన్మానం

(మొదటి పేజీ తరువాయి...)



కార్యక్రమం నిర్వహించారు. డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరక్టర్(పి&పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్ (ఈ&ఎం) ఎం.తిరుమల రావు, జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావును పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా డైరక్టర్లు మాట్లాడుతూ... సుమారు 37 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో శ్రీ ఎం.సుబ్బారావు గారు సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, ఫైనాన్స్ విభాగం లో తన దైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలుపుతూ వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(క్వాలిటి) ఏ.రవి కుమార్, జిఎం(సేఫ్టీ) కే. సాయిబాబు, జిఎం(పర్సనల్) ఐఆర్&పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్సి ఏ.జి.ఎం.మురళీధర రావు, జిఎం(ఎంఎస్) బొజ్జ రవి, జిఎం(సిహెచ్‌పి) పి.ఎలిషా, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం(ఐ&పిఎం) సిహెచ్.శ్రీహరి, జిఎం(ట్రాన్స్పోర్ట్) ఎం.రామనాధం, జిఎం(ఈ&ఎం) పి.మురళీ కృష్ణ, జిఎం(స్టోర్స్) కే.ప్రసాద రావు, జిఎం(పి&పి) జి.దేవేందర్, జిఎం(సోలార్) బి.సీతారామం, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, ఇతర జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల కలప పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)

జూలూరుపాడు వైపు నుంచి వస్తున్న ఒక బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో వాహనంలో సుమారు మూడు టన్నుల మేర అక్రమంగా తరలిస్తున్న చింతా, వేప కర్రల మొద్దులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి జూలూరుపాడు మండలం అనంతారం గ్రామానికి చెందిన ఈసం శేఖర్, తాటి జగదీష్, ముక్తి రామరాజు అనే ముగ్గురితో పాటు వాహన డ్రైవర్ బానోత్ నరసింహను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న కలపతో కూడిన బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని, నలుగురు వ్యక్తులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. పర్మిషన్ లేకుండా అక్రమంగా కలప, కర్రల వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వాహన తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో సుజాతనగర్ ఎస్సై రమాదేవితో పాటు పీసీ మహేష్, హెచ్ జీ లాజర్ పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి



**దమ్మపేట,జనవరి.31,(ప్రజాజ్యోతి):** డిసిసిబి బ్యాంక్ దమ్మపేట శాఖలో మేనేజర్‌గా వివిధ హోదాల్లో సేవలందించి పదవి విరమణ చేస్తున్న శ్రీ నాగ భూషణం కు శుక్రవారం బ్యాంక్ ఆవరణలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని, నాగభూషణంను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పైడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నాగభూషణం తన ఉద్యోగ కాలంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ బ్యాంకు అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని ప్రశంసించారు. వారి సేవలు బ్యాంకు ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, పసుమర్తి రాంభద్రం, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొని నాగభూషణంకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# "కర్ర" ట్రాక్టర్ల"తో" అధికారులకు సవాల్...?

- - అపాయమే జరిగాక... అయ్యో అంటూ చేతులు దులుపుతారా...!
- - ఓవర్ లోడ్ భయానికి రోడ్లు ఎక్కేది ఎట్లా..?
- - ప్రాణ భయంతో ప్రయాణికులు..!
- - జిల్లా రోడ్డు రవాణా అధికారుల జోక్యం తోనే కట్టడి అంటున్న ప్రజలు..



**బూర్గంపహాడ్ జనవరి 31 (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రతే.. మన భద్రత.. మన భద్రతే.. ప్రపంచ భద్రత అంటూ అధికారులు ఇచ్చే ఉపన్యాసాలు.. గొప్పలు చెప్పుకోవడానికేనా..! అన్ని భద్రతల గురించి తెలిసిన అధికారులు రోడ్డుపై పరుగులు పెడుతున్న యమ పాశాల వంటి ఓవర్ లోడ్ ట్రాక్టర్లను చూడలేకపోతున్నారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సారపాకలో గల పేపర్ బోర్డు కర్మాగారానికి కర్ర సరఫరా చేస్తున్న ట్రాక్టర్లు ఎంతో కాలంగా ఓవర్ లోడ్ తో తిరుగుతూనే ఉన్నాయి. ఈ ఓవర్ లోడుల కారణంగా ఎన్నోసార్లు ఘోరమైన రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలు అధికారులకు తెలియనివి కావు. అయినప్పటికీ ఓవర్ లోడు ట్రాక్టర్ల పై అధికారులు అంత ప్రేమ ఎందుకు చూపిస్తున్నారో..? తెలుపాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మనకెందుకులే అని వదిలేస్తున్నారా..? లేక మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారో..? అర్థం కాని పరిస్థితి. కాగా ఓవర్ లోడు ట్రాక్టర్లను కట్టడి చేయడంలో మాత్రం అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఎన్ని కథనాలు వచ్చినా... ఎన్ని ప్రమాదాలు జరిగినా.. ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయినా కర్ర ట్రాక్టర్లను అధికారులు కట్టడి చేయరా..? అంటూ వస్తున్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- - అపాయమే జరిగాక... అయ్యో అంటూ చేతులు దులుపుతారా...!

భద్రాద్రి కొత్తగూడెం బూర్గపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలోని ఐటిసి కర్మాగారానికి కర్ర సప్లై చేస్తున్న ట్రాక్టర్లు మితిమీరిన లోడుతో... అదుపు లేని స్పీడుతో సారపాక గ్రామానికి చేరుకుంటున్నాయి. ఇటు బూర్గంపహాడ్ వైపు నుండి.. అటు అశ్వాపురం వైపు నుండి ఒకవైపు భద్రాచలం.. మరోవైపు మణుగూరు క్రాస్ రోడ్డు మార్గాల గుండా ఓవర్ లోడ్ ట్రాక్టర్లు జాతీయ రహదారిపై నిత్యం పరుగులు పెడుతూనే ఉన్నాయి. గతంలో ఓవర్ లోడ్ తో వస్తున్న ట్రాక్టర్లు రోడ్డు ప్రమాదానికి గురై ఎందరో డ్రైవర్లు అమాయక పౌరులు ప్రాణాలను కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయాల పాలై అవయవాలు కోల్పోయిన వారు లేక పోలేదు. భద్రాచలం, బూర్గంపాడు, సారపాక, పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాలలోని పలు కాలేజీలు, స్కూళ్లకు వందలాదిమంది విద్యార్థులు ఈ జాతీయ రహదారులపై రాకపోకలు సాగిస్తున్నారు. ఎంతో మంది పౌరులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే రామభక్తులు ఇదే జాతీయ రహదారులపై ప్రయాణించాల్సి ఉంటుంది. ఇంతటి రద్దీ ఉండే జాతీయ రహదారులపై ఈ ఓవర్ లోడు వాహనాలు ఉరకలు పెడుతుంటే అధికారులు ఎందుకు కట్టడి చేయడం లేదంటూ తీవ్రమైన విమర్శలు, ఆరోపణలు వెల్లువలా వినిపిస్తున్నాయి. రద్దీ సమయాలలో ఓవర్ లోడ్ కర్ర ట్రాక్టర్ అదుపు తప్పితే ఎన్ని ప్రాణాలకు ప్రమాదం ఉంటుందో అధికారులకు తెలియదా..? అదే జరిగితే అయ్యో అంటూ చేతులు దులుపుకుంటారా..? అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎన్ని కథనాలు వస్తున్నా భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాలలోని జాతీయ రహదారులపై ఓవర్ లోడు కర్ర ట్రాక్టర్లు నేటికీ పరుగులు తీస్తున్నాయనేది జగమెరిగిన సత్యం. అయినా అధికారులు ఓవర్ లోడ్ ట్రాక్టర్ల పై నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న సందర్భాలు కనిపించడం లేదు. అయితే ఓవర్ లోడు కర్ర ట్రాక్టర్ల విషయంలో స్థానిక ఎం వి ఐ, పోలీస్ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు అనేది తెలియాల్సి ఉంది. హెల్మెట్ పెట్టుకొని వారికే ఎంతో ఓపికగా అవగాహన కల్పించే ఈ అధికారులు..., ఇంతటి ప్రమాదం పై పట్టింపు లేకుండా ఉండడం పట్ల స్థానికంగా తీవ్ర స్థాయిలో విమర్శలు వెలువడుతున్నాయి. ఉన్నతాధికారుల సైతం ఐ టి సి కి కర్రసరఫరా చేస్తున్న ఓవర్ లోడ్ ట్రాక్టర్ల పై దృష్టి సారించాలని, ప్రయాణికులకు ప్రమాదం లేని ప్రశాంత వాతావరణ కల్పించాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## దమ్మపేట పోలీసుల చాక చక్యం

(మొదటి పేజీ తరువాయి...)

పోలీసులు, దొంగిలించిన సుమారు 90 కిలోల కాపర్ వైర్ తో పాటు దొంగతనానికి ఉపయోగించిన పరికరాలు, మూడు మొబైల్ ఫోన్లు మరియు రవాణాకు ఉపయోగించిన మారుతి సుజుకి కారు (టిజి-07-ఎక్ష్-1983) ను స్వాధీనం చేసుకున్నారు. వరుసగా జరుగుతున్న ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి ఈ కేసును ఛేదించారు. పోలీసుల కథనం ప్రకారం... నిందితులు దమ్మపేట మండలంలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్లను పడగొట్టి అందులోని కాపర్ వైర్ ను తీసి గ్రామ పరిసరాల్లోని చెట్ల పొదల్లో దాచారు. అనంతరం వాటిని అమ్మేందుకు శనివారం ఉదయం కారులో రాజమండ్రి వైపు వెళ్తుండగా, అచ్చుతాపురం క్రాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న దమ్మపేట పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ తనిఖీల్లో వాహన డిక్కీలో దాచిన కాపర్ వైర్ బయటపడటంతో ముగ్గురినీ అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్ లో దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, రామకృష్ణ రెడ్డి, కాలేశ వలీ, రమేష్, నాగ ముత్యం తదితరులు పాల్గొన్నారు. నిందితుల విచారణలో వారు



ట్రాన్స్ఫార్మర్ దొంగతనాల ద్వారా అక్రమంగా డబ్బులు సంపాదించి జల్సాలకు అలవాటు పడినట్లు వెల్లడైంది. నిందితులు గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొత్త వెంకటనగరం, నల్లజెర్ల, కొవ్వూరు, గోపాలాపురం, చాగల్లు, అన్నవరం, రాజానగరం, దేవరపల్లి తదితర ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. 2024 ఆగస్టులో కొవ్వూరు పోలీసులు వీరిని 18 కేసుల్లో అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించారు. 2025 జనవరిలో జైలు నుంచి విడుదలైన అనంతరం, ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువ కేసులు ఉండటంతో తెలంగాణకు వచ్చి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట, కరకగూడెం, ములకలపల్లి, ఏడూళ్లబయ్యారం మండలాల్లో 2025 అక్టోబర్ నుంచి వరుసగా ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు ఈ నిందితులపై 4 కేసులు (8 ట్రాన్స్ఫార్మర్లు) నమోదయ్యాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 18 కేసులు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ కేసు సాయి కిరణ్, విద్యుత్ శాఖ ఎఇ (దమ్మపేట) ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్: 35/2026, యు/యస్ 305(ఇ)బి .యన్.యస్ కింద నమోదు చేశారు. నిందితులపై సెక్షన్ 111(2)(బి) బి .యన్.యస్ ప్రకారం ఆర్గనైజ్డ్ క్రైమ్ కింద కేసు నమోదు చేయడంతో పాటు, ఈ నేరానికి జీవిత ఖైదు వరకు శిక్ష పడే అవకాశం ఉందని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజా ఆస్తిని ధ్వంసం చేయడం, ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కేసును సమర్ధవంతంగా ఛేదించినందుకు గాను దమ్మపేట ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డి , పోలీస్ సిబ్బంది లక్ష్మన్ , రామ కృష్ణరెడ్డి లను గౌరవ యస్.పి రోహిత్ రాజ్ , గౌరవ డి.యస్.పి సతీష్ కుమార్, సి.ఐ నాగరాజు అభినందించారు.

# ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

- పెసా గ్రామసభ తీర్మానం లేకుండా రహదారి నిర్మాణం - గ్రామస్తుల ఆరోపణ





**చర్ల, జనవరి 31:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని తేగడ గ్రామంలో శనివారం కరకట్టపై ఇసుక లారీలను తేగడ గ్రామస్తులు అడ్డుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతమ్మ సాగర్ కరకట్ట కు కేటాయించిన స్థలములో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తేగడ శ్రీ వీరభద్ర మహిళా సాండ్ క్వారీ సొసైటీ కి చెందిన వారి తరపున కొందరు వ్యక్తులు ఇసుక ర్యాంపులో లారీ లు తిరగడం కోసం తేగడ నుండి ఎర్రగడ్డ వరకు గ్రావెల్ తో సుమారు 3 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించారు అని ఆరోపించారు .ఈ అక్రమ రహదారికి ఉపయోగించిన గ్రావెల్ కూడా ఎటువంటి అనుమతులు లేకుండా తోలటం జరిగింది అని మా రైతులు సీతమ్మ సాగర్ కరకట్ట నిర్మాణం కోసం ఇచ్చిన భూములను ఇతర ప్రయోజనాలకు ఉపయోగించ కూడదని, భూసేకరణ చట్టం 2013 సెక్షన్ 24 ప్రకారం పరిహారం చెల్లించిన భూములు నిర్దిష్టమైన ప్రజా ప్రయోజనముకి మాత్రమే వాడాలి అని చట్టంలో ఉన్నది కానీ ఇరిగేషన్ శాఖ డివిజన్ 5 భద్రాచలం, డివిజన్ 6 ఆశ్వాపురం, మైన్స్ అండ్ జియాలజీ కొత్తగూడెం, టీజీఎండిసి కొత్తగూడెం శాఖ అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించి తమ ఇష్టానుసారంగా సీతమ్మ సాగర్ కరకట్ట కోసం కేటాయించిన భూములలో ఇసుక ర్యాంపుల కోసం రహదారులు నిర్మించడానికి అనుమతులు ఇవ్వటం చట్ట విరుద్ధం అని అన్నారు .ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలం లోని తేగడ గ్రామ పంచాయతీ పరిధిలో పెసా యాక్ట్ 1996 అమలులో ఉన్నందున గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల నిర్మాణానికి గ్రామ సభ తీర్మానం తప్పనిసరి అయినప్పటికీ ఎటువంటి పెసా గ్రామసభ తీర్మానం లేకుండా కూడా రహదారిని అక్రమంగా నిర్మించారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు . ఇసుక రాంపు కోసం నిర్మించిన అక్రమ గ్రావెల్ రహదారి. తాలి పేరు , గోదావరి నదికి బఫర్ జోన్ లో 100 మీటర్ల లోపునే ఉంది అని అక్రమ గ్రావెల్ రహదారి నిర్మించేటప్పుడు మా పొలాల సమీపంలో అక్రమంగా మట్టికోసం భారీ గోతులు తీసి వేశారు అని అక్కడ ఇసుక రీచ్ కు లారీలు తిరిగినట్లయితే దుమ్ము దూళి పేరుకు పోవడం వలన మా రైతుల మిర్చి పంట పూర్తిగా పాడైపోయే ప్రమాదం ఉన్నది అని అంతేకాకుండా సీతమ్మ సాగర్ కరకట్ట నిర్మాణం చేపట్టబోయే ప్రాంతం అవటం వల్ల దానిమీద ఇసుక లారీలు తిరగటం వలన భవిష్యత్తులో కట్టబోయే కరకట్ట కు ప్రమాదంతో పాటు మునిగిపోయి, గ్రామస్తుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఉంది అని అన్నారు. గ్రామసభ తీర్మానం లేకుండా అక్రమ గ్రావెల్ రహదారిని టిప్పర్లపైన, భూసేకరణ చట్టాన్ని అతిక్రమించి కాంట్రాక్టర్లు తీసిన గోతుల వలన మా గ్రామస్తులు పొలాలు నిర్మించిన వ్యక్తులపైన, దానికై ఉపయోగించిన మిషన్లు, ఇరిగేషన్ భూముల లో నిర్మాణాన్ని చూసి చూడనట్లు వ్యవహరించిన ఇరిగేషన్, మైన్స్ అండ్ జియాలజీ, టీజీఎండిసి అధికారుల పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా తేగడ పంచాయతీ సర్పంచ్ జమ్ముల. మురళీకృష్ణ మాట్లాడుతూ తేగడ ఇసుక ర్యాంపు సొసైటీ సమస్య మా దృష్టికి వచ్చిన వెంటనే కబురు పంపామని ఇష్టానుసారంగా ఇసుక ర్యాంపులు పంచాయతీ అధికారులకు తెలియకుండా నడుపుతున్నారని దాని వల్లనే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని కావున కరకట్టపై ఇసుక లారీల సమస్యను పరిష్కరించేందుకు అందరూ సమిష్టిగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు .

## శరవేగంగా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట పనులు



**చర్ల , జనవరి 31 (ప్రజాజ్యోతి):** చర్ల మండలంలోని గొంపల్లి గ్రామ పంచాయతీలో బాబా సాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు.గ్రామస్తులు దాతలు సహాయ సహకారాలతో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఇప్పటికే విగ్రహం సిద్దం చేశామని త్వరలోనే మిగిలిన పనులు సైతం పూర్తి చేసి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు అన్నారు. మండల ప్రజలు ప్రముఖులు, అధికారులు వ్యాపారులు,రాజకీయ నాయకులు సలహాలు సూచనలు అందించాలని కోరారు. కమిటీ నిర్వాహకులు తోటమల్ల గోపాలరావు, బయ్యా వెంకటేశ్వర్లు, గండూరి వెంకటేశ్వర్లు, కొంగురి మురళి, మేడబాత్తిని గోవర్ధన్, బోగాలా చందు,తోటమళ్ళ రవి, తోటమళ్ళ సందీప్, కొంగురు రాజా తదితరులు పాల్గొన్నారు.

## కుట్రలో భాగమే కేసీఆర్ కు సిట్ నోటీసులు

- గోరింట్ల వేంకటేశ్వరావు బిఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు



**చర్ల, జనవరి 31:(ప్రజాజ్యోతి):** సిట్ అధికారులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇచ్చిన సందర్భంగా శనివారం చర్ల మండల బి ఆర్ ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు గోరంట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు వంటి నాయకులకు సిట్ నోటీసులు ఇచ్చి విచారణలు జరిపిన తర్వాత,ఇప్పుడు బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడం కేవలం రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి, బీఆర్ఎస్ పార్టీని బలహీనపరచడానికి మాత్రమే కుట్ర ఈ సందర్భంగా కేసీఆర్ పై సీట్ దర్యాప్తును ఖండిస్తున్న అని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధికి చేసిన అద్భుత కృషిని,రైతు సంక్షేమం,యువత ఉపాధి,మహిళల సాధికారత వంటి విప్లవాత్మక పథకాలను మరచిపోయి, కేవలం రాజకీయ ద్వేషంతో ఇలాంటి కేసులను రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు వైఖరిని ఖండిస్తున్నా అని అన్నారు .

## జీ.వో 25 ను సవరిస్తే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయి.


- టీజీటీఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ
- టీజీటీఎఫ్ మండల అధ్యక్షులు బాదావత్ పుల్ సింగ్




**టేకులపల్లి,జనవరి3,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం సులనగర్ గ్రామంలో గల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో టీజీటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం జీ.వో 25 ని సవరణ చేయాలనీ నిరసన వ్యక్తం చేశారు. టిజిటిఎఫ్ మండల అధ్యక్షులు బాదావత్ పుల్ సింగ్ ఆధ్వర్యంలో సులానగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవదాస్, ఉపాధ్యాయుల చేతుల మీదగా టిజిటిఎఫ్ సంఘం 2026 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వేసవి సెలవుల్లో జీవో 25 కు సంబంధించి పాఠశాలల్లో రేష్నలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నదని వార్తలు వస్తున్న దరిమిలా క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితిలను పరిగణనలోకి తీసుకొని ప్రాథమిక పాఠశాలల్లో దిగువ పేర్కొన్న అంశాలను పరిశీలించి రేష్నలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ డిమాండ్ చేశారు.ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకొని నిర్వహించాలి. తెలంగాణ రాష్ట్రంలో 20 నుంచి 60 విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలు అధికముగా ఉన్నందున 20కి పైబడి ప్రతి 15 మంది విద్యార్థులకు అదనముగా ఒక ఉపాధ్యాయున్ని కేటాయిస్తూ రేష్నలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలి. ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పోస్టును మంజూరు చేస్తూ క్యాడర్ స్ట్రెంత్ ను నిర్ణయించి రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ అధ్యక్షులు ఎం.బాలు,జిల్లా గౌరవ అధ్యక్షులు వాంకుడోత్. రమేష్ బాబు, ఉపాధ్యక్షులు బి. రాంజీ, శ్రీను, హీరా లాల్, మోహన్, వీరన్న, పలువురు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి మీడియా–రెవిన్యూ కలిసి పని చేయాలి.... తాహసిల్దార్ రామ్ నరేష్





**దమ్మపేట,జనవరి. 31, (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల తాసిల్దార్ శ్రీ రామ్ నరేష్ శనివారం తాహసిల్దార్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మీడియా ప్రతినిధులతో సవివరంగా చర్చించారు. మండలంలో భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఆధార్, పింఛన్లు, భూభారతి సంబంధిత అంశాలు తదితర ప్రధాన సమస్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా, వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు "మన ఇసుక వాహనం" ద్వారా ఇసుకను ఆన్లైన్‌లో బుక్ చేసుకోవాలని సూచించారు. దీని వల్ల అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడటంతో పాటు పారదర్శకంగా ఇసుక సరఫరా జరుగుతుందని తెలిపారు.త్వరలోనే మండల పరిధిలోని అకినేపల్లి గ్రామంలో వ్యవసాయ భూముల సర్వే చేపట్టనున్నట్లు వెల్లడించారు. భూ సంబంధిత సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఈ సర్వే కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు. గిరిజన భూముల పరిరక్షణ విషయంలో రెవిన్యూ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. మండలంలో ప్రజలకు ఏ విధమైన సమస్య వచ్చినా మీడియా ప్రజల తరఫున పోరాడాలని సూచించారు. అలాగే ఎలాంటి అంశమైనా తన ముందుకు తీసుకురావాలని మీడియా మిత్రులకు సూచించారు. మీడియా,రెవిన్యూ శాఖలు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఈ మీడియా సమావేశంలో పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు





**చర్ల, జనవరి 31:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం కొయ్యూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురుగుట్టల నుండి ద్విచక్ర వాహనం మీద చర్లవైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ఇసుకలారీ ని తప్పించే ప్రయత్నంలో బండి స్కిడ్ అయ్యి బొర్రా మనోజ్, సప్కా చందు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గాయపడిన వారిని చర్ల సిహెచ్ సి కి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం భద్రాచలం తరలించారు. గాయపడిన వారి వివరాలు కాలు విరిగిన వ్యక్తి మనోజ్, తలకు గాయం అయిన వ్యక్తి సప్కా చందు అని తెలియచేసారు .